# మా ఆవిడ కథ

కొమ్మూరి వేణుగోపాలరావు

పెళ్ళిచేసుకున్నందువల్ల నాకు కనిపించిన సుగుణాలలో ఒకటేమిటంటే - పేరు ప్రఖ్యాతులు ఎక్కువ కావటం. అదెలా అంటారేమో! మా ఆవిడ కథలంటే చెవికోసుకునే రకం. అందులో నా కథలంటే మరీనూ. తన భర్త రచయిత అయినందుకు ఏ ఆడ



దన్న గర్విస్తుందని నాకు పెళ్ళయే దాకా తెలియదు పైగా ఒక రచయిత గాడ్ని భర్తగా ఎట్లా భరిస్తుందని ఓ పాడు అనుమానం వేధిస్తూం డేది పెళ్ళయిన కొన్నాళ్ళకు నేను రాసిన మొదటి ఉత్తరానికి జవాబు వచ్చే సరికల్లా యీ అనుమానం పటాపంచలైపోయింది తన హృదయం పూర్తిగా విప్పుకుంది, అందులో ఆవిడ

మా ఆవిడ బి ఏ దాకా చదువు కుంది అందుకని ఆవిడ గుడ్డిగా నన్నా రాధిస్తుందనటానికి వీలులేదు నా రచనల్లో ఏ అంశమో ఆవిడ్ని బాగా ఆకర్షించి వుండాలి తన స్నేహితు రాళ్ళందరితో నా గొప్పతనాన్ని గురించే చాటుతోంది

ఇద్దరం జోరుగా ఉత్తరాలు రాసు కొంటున్నాం

* * *

అమ్మ పోరుపడలేక అనూరాధను- అంటే మా ఆవిడ్ని ఇంటికి తీసుకు వచ్చేశాను సాధారణంగా రచయితల పెళ్ళాలు బాగుండరు అందుకే వాళ్లు యితర ఆడవాళ్ళని మనస్సులో ఊహించుకొని రచనల్లో చిత్రిస్తుం టారు కాని నా రచయిత మిత్రు లంతా మా ఆవిడ్ని చూసి నా అదృ ష్టానికి అసూయ పడ్డారని వాళ్ళ ముఖాలుచూసి చెప్పొచ్చు అసలే నాకు పూలరంగడని పేరుంది ఎందు కంటే, ఉద్యోగం సద్యోగం ఏం లేదు డిగ్రీ ఒకటి గడించాను నాన్న సంపా దించిపోయిన ఆస్తితో కాలుమీద కాలు వేసుకొని కాలం గడుపుతున్నాను సాయంత్రం కాగానే శుభ్రంగా రెండోమారు స్నానంచేసి, గ్లాస్కో పంచ, సిల్కులాల్చి వేసుకుని అద్దం ముందు ముఖానికి పౌడరు కొట్టు కుంటూ, వంకెల జుట్టుని తీర్చి దిద్దు కుంటూ ఓ అరగంట కాలయాపన చేసి, హవాయి చెప్పులేసుకుని చాంద్రాయ ణానికి బయల్దేరుతాను నన్ను అల్లంత దూరంలో చూడగానే కిళ్ళీకొట్టు రాములు స్పెషల్‌గా కిళ్ళీకట్టటం ప్రారంభిస్తాడు అది వేసుకొని, నముల్తూ, పెదాలుకూడా పండేటట్లు జాగ్రత్తపడ్తూ అలా వెళ్ళి నలుగుర్ని పలుకరించివస్తాను లేకపోతే క్లబ్బుకి పోయి రమ్మీ ఆడతాను నాది కొంచెం కడుపునిండిన బేరం కాబట్టే పాపం పబ్లిషర్ల ఆటలేం నా దగ్గర సాగవు, పైచెయ్యి నాదే

ఇంటికివచ్చిన కొద్దిరోజుల్లోనే మా ఆవిడ రెండు విషయాలు కనిపెట్టింది ఒకటి — నేను చాల సోమరిపోతుననీ, రెండు - నాకు కొన్ని విచిత్రమైన ఉత్తరాలొస్తుంటా యనీన్నూ నా



మానేజరు:– "మీరంతా ఒకేసారి స్ట్రయిక్ చేస్తే ఆఫీసుపని ఎలా జరుగుతుంది?"

ఉత్తరాల గురించి ఆవిడ కొంత బాధ పడిందనే నా అనుమానం. నేను రచయితను కాబట్టీ అందులో కర్మంకాలి కొద్దో గొప్పో పేరు తెచ్చుకున్న వాడిని కాబట్టీ అందులోనూ ఆడవాళ్లగురించి ఎక్కువ రాస్తూంటాను కాబట్టీ యిలా ఉత్తరాలు రావటంలో జేసబబు ఏమీ లేదని ఆవిడకి నచ్చ చెప్పటానికి తాపత్రయపడసాగాను. ఆవిడ్ని సంతోష పెట్టటానికి నా సోమరి పోతుతనం బాపుకుంటాననికూడా ప్రతిజ్ఞ చేశాను. మరి ఆవిడ్ని గురించి రెండు విషయాలు కనిపెట్టాను. ఒకటి - నాకంటే చాల తెలివిగల దనిన్నూ, రెండు - మనసులో ఏ విషయమూ దాచుకోనదనీ.

నే నెప్పుడు రాయనట్లు కనపడు తూండటాన ఆవిడ ఆశ్చర్యపడుతూ ఉండేది. "మరి యివన్నీ ఎప్పుడు రాశారు?" అంటూ - నిజమే నాకూ ఆశ్చర్యంగానే వుండేది. మరి ఎప్పుడో ఒకప్పుడు రాసే వుంటాను. కాని యింత ఓపిక నాకు ఎలా కలిగిందా అన్న సంశయం మట్టుకు వీడిపోలేదు.

* * *

అన్నట్టు యిది నా కథకాదు. మా ఆవిడ కథ. నా గురించి చెప్పాల్సింది చాలవున్నా మకుటానికి న్యాయం చెయ్యటంకోసం అంతా ఆవిడ్ని గురించే ముచ్చటిస్తాను.

కొద్దికాలానికే యిరుగు, పొరుగులతో సావాసం చేసేసింది. ఆ యిరుగు పొరుగులలో యిద్దరు ముగ్గురు కాలేజీలో చదువుతోన్న అమ్మాయిలు కూడా వున్నారు. వాళ్ళు నా గురించి ప్రసక్తి వచ్చినప్పుడు పూల రంగడు అని చెప్పుకుంటూ వుంటారు. ఇది వరకు మాఅమ్మకోసం వచ్చినా బీరువాలోని పుస్తకాలు, నేను వ్రాసినవి చక్క బెడుతూ వుండేవాళ్లు. ఇప్పుడు అనూరాధకోసం రా సాగారు. నా రచనల్ని వాళ్లు విమర్శించేవారు. మా అనూకు ఉడుకు మోత్తనం వచ్చేది... నా పాత్రల మనస్తత్వాలగురించి నేను ప్రదర్శించే సత్యాన్ని గురించే గంటల తరబడి ఉపన్యాసం దంచేసేది. చివ

రకు వాళ్లు "మీ ఆయన్ని వెనుక వేసుకొస్తున్నావు" అని చిలిపిమాట ఏదో అనేసరికి సిగ్గుతో మహా యిదయి పోయేది.

రాత్రి తొమ్మిది అయీ అవక ముందే నాకు నిద్ర ముంచుకువచ్చేది.

"అబ్బ! అప్పుడే నిద్ర ఏమిటండీ? ఏమండీ, అవునుగాని—మీరు కథల్లో అమ్మాయిల్ని అట్లా వర్ణిస్తారేం?

"ఎట్లా?" అనేవాడ్ని బద్దకంగా కళ్లువిప్పి.

"అదే, అంత పొడుగూ కాదు—పొట్టీ కాదు. చామన ఛాయను ఓ ఛాయ ఎక్కువని చెప్పొచ్చు. ముఖం అంత అందమైనదికాదు కానీ—ఆ కళ్ళలో యితరుల్ని ఆకర్షించే శక్తి ఉంది- ముందరి పన్ను ఎత్తులేకపోతే యింకా బాగుండేదనిపిస్తుంది యిట్లాగా."

"ఇప్పటి సాహిత్యంలో ప్రబంధ నాయికలా వర్ణించకూడదు. ఇట్లా అటూ యిటూ గాకుండా చెప్పటమే ఫ్యాషన్".

కానీ నా మాటలు నాకే వెటకారంగా తోచేవి. ఎదురుగా అనూరాధని చూస్తూ యిలాఅంటే యింత కన్న పెద్ద అబద్ధం ఏముంది?

*　　*　　*

మాఊళ్ళో లేడీస్ క్లబ్ ఒకటిఉంది. ఆడవాళ్ళంతా అనూరాధను అందులోకి యీడ్చేశారు. అందుకని హడావుడిగా వుంటోంది. ఇంతలో వాళ్ళ వార్షికోత్సవాలు వచ్చాయి. ఒక చక్కని ఉదయం పదిమంది అమ్మాయిలు మా గృహంమీద దాడిచేసి వాళ్ళకు ఆడుకుంటానికి ఓ నాటకం రాసిపెట్టమని అడిగారు. ఇది ఆవిడ గారి ఘనకార్యమే అని గ్రహించాను.

"నాకు నాటకాలు రాయడం చేతకాదండీ" అన్నాను. నేను పెద్ద అబద్ధం చెప్పినట్టుగా వాళ్లు నవ్వేశారు. ఇట్లా అనటం సహజమే సుమా అన్నట్లుగా భావయుక్తంగా ముఖాలు పెట్టారు.

చివరకు రాయక తప్పదు అన్న ట్లుగా జాలి చూపులు చూశారు. సున్నిత హృదయుడ్ని కాబట్టి 'ఊ' అని, వాళ్ళు వెళ్లిపోయాక అనూరాధ మీద కోప ప్రదర్శన చేశాను.

ఆమె నవ్వేసి "కోపం నటించబోకండి. మీకసలు కోపం తెచ్చుకోవటం చేతకాదు" అనేసింది అచ్చం రచయిత అర్ధాంగిలాగే.

ఇహ విధిలేక ఆమెగారి ఆజ్ఞా పాలనా బద్ధుడనై నాటకంకోసం ఇతివృత్తం ఆలోచించ సాగాను. కాని ఎందుచేతో బుర్ర బొత్తిగా పని

చేయటంలేదు. అందులోనూ అన్నీ స్త్రీ పాత్రలుండాలి నా వల్ల కాలేదు.

"లాభంలేదు" అన్నాను.

"ఎలా? గడువు సమీపిస్తోందే. వాళ్ళకు మాట యిచ్చాను" అంది దీనంగా అనూరాధ.


"ఏం చెయ్యను అనూ? బొత్తిగా మూడ్స్ కుదరటంలేదు క్షమించు" అన్నాను నేను దీనంగా.

కాని నాటకం జరిగింది. ఆహ్వానం తిరస్కరించలేక నేను వెళ్లాను నాటకానికి. కాని సిగ్గుపడుతున్నాను వాళ్ళ కోరిక చెల్లించలేకపోయానే అని. అందుకని వెనుకసీట్లోకూర్చుందామని తారట్లాడుతోంటె - ఒకమ్మాయి వచ్చి "రండి కవిగారూ, మీరు ముందు కూర్చోవాలి" అని తీసుకుపోయి మొట్టమొదటి వరుసలో కూర్చోపెట్టింది.

నేను "చూడండి నాటకం...." అంటూ నేను రాయలేనందుకు క్షమాపణలు కోరుకోవటానికి సిద్ధపడుతోంటే.

"ఓ పావుగంటలో ప్రారంభమౌతుంది" అని వెళ్లిపోయింది.

ఓ అయిదునిమిషాలు పోయాక మళ్ళీవచ్చి "ఓ పదినిమిషాలు ఉపన్యాసం యివ్వరాదూ?" అనడిగింది మెల్లగా "వద్దు బాబూ, అలాంటి



"ఆదేమిటమ్మా వదినా! నేను ఆవిడతో చెప్పొద్దని నీతో చెప్పిన విషయాన్ని నీవు ఆవిడతో చెప్పావని ఆవిడ నాతోచెప్పిందే"

"ఆదికాదు వదినా! నేను ఆవిడతో చెప్పినట్లు నీతో చెప్పొద్దని ఆవిడతో చెప్పానే"

"సరే! పోనీలే! ఎవర్నని ఏలాభం. ఆవిడ నాతో చెప్పిందని నేను నీతో చెప్పినట్లు నీవు మళ్ళీ ఆవిడదో చెప్పకు...."

వేమీ పెట్టబోకండి యిప్పుడు, 'ప్లీజ్'" అన్నాను.

ఆ అమ్మాయి నవ్వి 'అనూరాధ చెప్పమన్నదండి' అన్నది.

"అనూరాధకి నా క్షమాపణలు చెప్పండి" అన్నాను నేను నవ్వుతూ.

ఆ అమ్మాయి మందహాసంచేసి వెళ్లిపోయింది.

నాటకం మొదలయింది. కాని ఆశ్చర్యం ఏమంటే దాని రచయిత నేనే అంటే రచయితగా నా పేరే ఎనౌన్సు చేశారు.

నా ఆశ్చర్యానికి హద్దులు లేవు.

నాటకం మొత్తం రెండుగంటలు సాగింది. బాగానే రక్తికట్టింది.

ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు అంతా అయాక నేను బయటకు వస్తోంటే వీడే దాని కవి అనుకుంటూ నా వంక చూశారు.

అనూరాధ యింటికి రాగానే ఆమె పని పట్టడానికి నిశ్చయించుకున్నాను. నాకుకూడ అప్పు డప్పుడు కోపం వస్తూంటూందని ఆమెకు తెలియ జెప్పాలి.

"దయచెయ్యండి రచయిత్రిగారూ, దయచెయ్యండి. మీరాడిన నాటకం అమోఘంగా ఉంది'' అన్నాను పెద్ద విలన్‌పోజు వేసి ఆమె లోపలకు అడుగు పెడుతూండగా.

''ఏం చెయ్యనండీ ? మన పరువు కాపాడటానికి నాటకం ఆడాల్సి వచ్చింది.' అంది బిక్క మొహం వేసి.

మరుక్షణంలో నేను గాల్లో తేలి పోయి "అవునుగాని నువ్వు ఎట్లా రాయగలిగావు ? అన్నాను. ఆమె కళ్ళలోకి చూస్తూ.

"అర్ధాంగిని'' అంది కళ్లు క్రిందకు వాల్చి.

* * *

కొన్నాళ్ళు పోయాక ఓ ప్రముఖ వారపత్రికలో అనూరాధ రాసిన కథ ఒకటి అచ్చయింది. దానిలో అంద మైన బొమ్మకూడ వేశారు. ఆ బొమ్మ లేకుండావుంటే బహుశా ఆ కథ అంత బాగుండేది కాదేమో !

నా అభిప్రాయం అడగలేదు అనూ రాధ. తెలివైనవాళ్ళు మాట జారరు నేనూ బింకంగా ఊరుకున్నాను

నాలుగయిదురోజులు గడిచేసరికి ఆమెపేర అయిదారు కవర్లు వచ్చాయి. పత్రిక ఆఫీసునుంచి రీడైరక్టు చేయ బడి వచ్చాయి. ఆమె డ్రాయరు మీద ఉంచాను.

"ఏమిటి నాకు యిన్ని ఉత్తరాలే!" అంటూ ఆశ్చర్యంగా చింపి చదివింది. ఆమె ముఖం మీద ఆశ్చర్య రేఖలు మరింత ద్యోతక మైనాయి.

అవన్నీ నాకుయిచ్చి "చదవండి" అన్నది.

పాఠకులు రాశారు. ఆకాశాని కెత్తేస్తూ, అభినందిస్తూ, యీ మధ్య యిలాంటి కథ చదవలేదంటూ, తప్ప కుండా జవాబివ్వమని ప్రాధేయ పడుతూ రాశారు. అందులో ఒకరిద్దరు చమత్కారాలతో ఉషారుగా రాశారు. అంతా మొగవాళ్ళే.

"ఇదేమిటి పీడ ?" అన్నది బిక్క మొహం వేసి అనూరాధ.

నేను ఏమి అనుకోనని ఆమెకు తెలియదు "పాపం జవాబు రాయి" అన్నాను.

''ఛీ! పరాయి మొగాళ్ళకా'' అంది.

"తప్పేముంది? వాళ్ళు నీ ఫ్యాన్స్ వాళ్లకు జవాబు రాయకపోతే నీకు

గర్వం అనుకుంటారు. పత్రికల్లో ఉత్తరాలు రాసినా రావొచ్చు. నా మాట విని జవాబులు యివ్వు" అని నచ్చ చెప్పాను.

మొదట్లో ఆమె అంగీకరించలేదు. కాని కష్టపడి దగ్గర కూర్చుని జవాబులు యిప్పించాను.

*　　*　　*

అనూరాధ కథలు వరుసగా అచ్చవుతున్నాయి. ఆమె ఫాన్ లెటర్సు ఎక్కువవుతున్నాయి. ఒకసారి రాసిన వాళ్లు దాంతో ఊరుకోవడం లేదు. కొంచెం కొంచెం చనువు ఎక్కువచేస్తూ వచ్చారు. ఆ వుత్తరాలు చదువుతూ ఉంటే ఆమెకు కళ్ళనీళ్ళు పర్యంతం అయేది. చాలా ఉత్తరాలకు జవాబులివ్వడము మానేసింది.

ఆమె రచనల గురించి నన్నెవ్వరూ అభిప్రాయం అడగలేదు. నేను చెప్పనూ లేదు.

కాని మాకు తెలిసిన వాళ్ళందరూ, ఆమె పేరుతోనే నే రాస్తున్నానని అనటం, అనుకోవటం మొదలుపెట్టారు. కొందరు ఆమె వుత్తరాలలో కూడ యీ విషయం అడిగారు. పాపం అనూ బాధపడింది. నేను పడ్డాను.

చాల పుస్తకాలు చదువుతోంది. ఆమెకు పేరుప్రఖ్యాతులువస్తున్నాయి.

ఒకరోజు ఒక యువకుడు వచ్చాడు. "అనూరాధగారున్నారా?" అంటూ.



"మీలో నాకేరోగం కనిపించలేదు. అయినా ఒకసారి రక్తపరీక్ష చేద్దాము. దానిలో ఏమీ లేకపోతే స్టూల్– తర్వాత కళ్లె– తర్వాత పళ్లూ– వీటిల్లో ఏమీ లేకపోతే భగవంతునిమీద భారం వెయ్యండి."

నన్ను చూడగానే గతుక్కు మన్నాడు. అనూరాధ ఫాన్ అని గ్రహించాను. పాపం అతను వచ్చిన విషయంలో నేను యింట్లో వున్నందుకు అతన్ని చూసి జాలేసింది.

అతన్ని కూర్చోమని "అనూ! ఓ అనూ! నీ కోసం ఎవరో వచ్చారు" అని కేకేశాను.

ఆమె గుమ్మం దాకావచ్చి నూతనాగంతకుడ్ని చూసి సంకోచంగా అక్కడే నిలబడి పోయింది.

"నమస్కార మండి" అన్నాడా యువకుడు.

ఆమె చేతులు జోడించి అక్కడే నిలబడి పోయింది.

"రా అనూ, వచ్చి కూర్చో నీతో మాట్లాడదామని వచ్చినట్లున్నారు" అన్నాను. తనని యిరకాటంలో పెట్టినందుకు నావంక కోపంగా చూసి వచ్చి అతని కెదురుగా కూర్చుంది.

'నా పేరు బాలక్రిష్ణ అండీ, ఇదివరలో మీకు రెండు మూడు ఉత్తరాలు కూడా రాశాను. మీ రచనలంటే నాకు చాలా అభిమానం. ఈ ఊరు పనివుండి వచ్చి మిమ్మల్ని చూద్దామని వచ్చాను' అన్నాడు యువకుడు.

నేను అక్కడ వుండటం వాళ్ళని చిక్కున పెట్టినట్లుగా వుంటుందని లోపలికి పోబోతున్నాను.

"వెళ్ళకండి. వారు మావారు. వారితో మాట్లాడు తూండండి. నాకు లోపల వంటపనివుంది" అని చటుక్కున లేచి వెళ్ళిపోయింది.

పాపం అతని యిబ్బంది చూస్తే జాలేసింది. ముళ్ళమీద కూర్చునట్లుగా ఓ అరగంట కూర్చుని వెళ్ళిపోయాడు.

నేను ఆవిడ దగ్గరకు వెళ్ళి "పాపం! అట్లా వచ్చేస్తే అతను ఎంతబాధ పడతాడో ఆలోచించావా" అన్నాను.

"పడనివ్వండి. లేకపోతే నాతో అతని కేం మాటలు" అంది మా ఆవిడ.

* * *

ఆ సంవత్సరం నేను నవల రాశాను. నిజానికి చాల కష్టపడి రాశాను. మంచి పేరొచ్చింది. ఎన్నో ప్రశంసలు లభించాయి.

ఒకానొక పత్రికలో ఆయేడు వచ్చిన సాహిత్యాన్ని కూలంకషంగా చర్చించాడొక విమర్శకుడు.

నా నవలని గురించి రాస్తూ "బొత్తిగా అనుభవ శూన్యంగా వున్నది. అసలింత పేరు రావల్సిన నవల కాదు" అని రాశాడు.

మా ఆవిడ్ని గురించి ఓ పేరా కేటాయించాడు. అందులో అంతా పొగడ్తే. "స్త్రీ హృదయాన్ని స్త్రీ తప్ప యింకెవరూ అర్థం చేసుకోలేరని, అనురాధ గారి కలం మన స్తత్వాలని లోతుగా చిత్రించటంలో చిందులు తొక్కుతోందనీ" రాశాడు.

అది చదివి అనూరాధ కోపంతో మండిపడింది. "చచ్చు దద్దమ్మ, మా వారి నవల వాడికేం అర్థమయిందని అట్లా రాశాడు. వాడి మొహంలా వుంది విమర్శ" అని కదను త్రొక్కింది.

ఒకసారి ఆ విమర్శకుడు పనిగట్టుకుని మాయింటికి వచ్చాడు. ఆయన వచ్చిన పని ఏమిటయ్యా అంటే అనురాధ నవల రాస్తోందని ఎవరో చెప్పారుట—ఆ విషయం నిజమైతే కొన్ని సలహాలివ్వాలని వచ్చాడుట. ఎందుకంటే తను ఆమె శ్రేయోభిలాషిట.

"అనూ! ఓ అనూ! నీ కోసం

ఎవరో వచ్చారు''అన్నాను కేకవేస్తూ. ఆమె లోపలనుంచి తొంగి చూసింది.

"రా అనూ పర్వాలేదు. ఈయన ప్రఖ్యాత విమర్శకులు. నీ రచనలపై గొప్ప అభిప్రాయం ఉంది."

ఆమె చర్రున యివతలకు వచ్చి "ఎందుకు వచ్చారు" అని అడిగింది రూక్ష స్వరంతో. ఈ ప్రశ్నకు విమర్శకుడు కంగారుపడి "మీరు కొత్త నవల...."

"నా కొత్తనవల సరే, వారినవల గురించి అట్లా రాశారుకదా మీకేమైనా అర్థమైందా అసలు?"

"అది .. చూడండి ... విమర్శచేసేటప్పుడు..."

"ఆ నవల చదివారా అసలు?"

"ఎందుకు చదవలేదు? చదవకుండా రాస్తానని మీ ఉద్దేశమా?"

"చదివితే మీకు స్ఫురించింది అదేనా?"

విమర్శకుడు చిక్కున పడ్డాడు.

నేను అతన్ని కాపాడుదామని "చూడు అనూ, నువ్వు కొత్తనవల రాస్తున్నావని విని నీకు సలహా లిద్దామని వచ్చారు" అన్నాను.

"సలహానా? ఈయన నాకు యివ్వటమేమిటి?" అంది ఆశ్చర్యంగా.

"అందులో తప్పేముంది అనూ? వారు నీ శ్రేయోభిలాషి."



"నా నవల ఎలా ఫినిష్ అవుతుందో చెప్పగలరా?"
"ఓ. ఈ నిప్పుల్లతో!"

"ఛీ ఛీ ఈయనెవరో ముక్కూ మొహంకూడా తెలియదు నాకు. శ్రేయోభిలాషేమిటి?"

విమర్శకుడు పరిస్థితి గ్రహించి లేచి నిల్చున్నాడు.

"అప్పుడే వెళుతున్నారా" అన్నాను.

"అవునవును పని వుంది" అంటూ వెళ్లిపోయాడు.

"నువ్వలా అనటం బాగాలేదు" అన్నాను.

"వాడికంతే కావాలి" అంది అదేమో.

* * *

ఈ మధ్య మా ఆవిడకి ఓ సంపాదక మహాశయుడు ఉత్తరాలు రాస్తున్నాడు. ఈవిడ రచనలోంచి ఉజ్వలమైన భవిష్యత్ తొంగిచూస్తోందిట

సరిగ్గా సంఘానికి అట్లాంటి రచయిత్రులే కావాలిట. తను అన్ని విధాలా ఆమెకు ప్రోత్సాహం యివ్వటానికి సిద్ధంగా వున్నాడుట. రాను రాను అతని ఉత్తరాల్లో తెలివితేటలు సైకాలజీ, అదేదో వాతావరణం ఉత్పన్నమౌతున్నాయి.

ఆ పత్రికంటే అనూరాధకి గౌరవముంది. అందుకని ఓపిగ్గా అతనికి జవాబులు రాసేది. అతని ఎత్తుగడ నేను గమనించాను. అయినా నేను అసూయకూ, భయాలకూ, అందని అంతస్థులో వున్నాను. నాకేమిటి చికాకు.

* * *

చివరికి ఆమె నవల రాసింది. మొట్టమొదట ఓపత్రికలో సీరియల్‌గా వచ్చింది. తర్వాత పుస్తక రూపంలో వచ్చింది. తరువాత ఒక సాహితీ సమితి నడిపిన పోటీలో మొదటి బహుమానం వచ్చింది.

ఆ సాహితీ సమితి వాళ్లు ఒక సన్మాన సభ ఏర్పాటు చేశారు.

అనూరాధ మొదట అంగీకరించలేదు విసుక్కుంది. చికాకు పడింది. కాని తప్పలేదు. "అయ్యబాబోయి. మీరు వస్తే నేను స్టేజిమీద కూర్చోగలనా? వద్దు ప్లీజ్" అని బ్రతిమిలాడింది

సరే అన్నాను. అన్నాను కాని ఆమె వెళ్ళాక నేను బయల్దేరాను. సభకు చాలమంది వచ్చారు. ఓ మంత్రిగారు అధ్యక్షత వహించారు. అనూరాధ మైక్ ముందు కొంచెం కంపించినట్లుగా అనిపించింది. దూరం నుంచి తిలకిస్తున్నాను. ఇంతలో ప్రక్క నుండి ఒకాయన పోతూ కనిపించాడు. ఆయన ఫోటో ఎక్కడో చూచినట్లుగా అనిపించింది. ఇంతలో ఆయన్ని ఏవరో ఆపి ఏమండోయ్ ఎప్పుడు వచ్చారు?" అని అడుగుతున్నారు.

"పొద్దున్న పని వుండి వచ్చాను" అంటున్నాడు.

నాకు గుర్తు వచ్చింది అనూరాధకి ఉత్తరాలు రాసే సంపాదక మహాశయుడు.

అతనెలాగా ఆమెను కలుసుకుంటాడని నాకు తెలుసు. సభ అయిపోగానే ఎవరికీ కనబడకుండా బయటపడి యింటికి నడవసాగాను.

ఇంటి బయట టాక్సీ ఆగివుంది. అనూరాధ టాక్సీలో వచ్చిందేమో, మెట్లు ఎక్కి తలుపుతొయ్యబోతూంటే లోపలినుంచి ఏదో కంఠం వినిపించింది. ప్రక్కకు వెళ్లి కిటికీ గుండా చాటున నిలబడి లోపలకు చూశాను

ఆ సంపాదక మహాశయుడు నిలబడి ఆవేశంగా చెబుతున్నాడు అనూరాధ

ఆలకిస్తోంది. "మీ రచనలబట్టి మీ రూపం ఊహించుకున్నాను. నా ఊహ నిజమైంది. మీ వ్రాతలో, మీ ముఖంలో ఎన్ని విప్లవభావాలు? మీకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. మీ భవిష్యత్‌కి పూచీ నాది. అసలీ నిబంధనలు, కట్టుబాట్లు, బంధాలు వున్నన్నాళ్ళు స్త్రీకి అభివృద్ధిలేదు. ఏమంటారు?" అన్నాడు దగ్గరకు జరుగుతూ.

"మీరు కారులో దింపారు శ్రమ తీసుకొని. థ్యాంక్స్" అంటోంది అనూరాధ దూరంగా జరుగుతూ.

"ఈసృష్టి విచిత్రమైంది. అనూరాధ యీ విచిత్రంలో నువ్వూ, నేను ఒకరికోసం ఒకరు" అంటూ మరీ దగ్గరకు వెళ్లి చప్పున ఆమె చెయ్యి పట్టుకున్నాడు. మరుక్షణంలో ఒక చెంప కాయ కొట్టింది. అనూరాధ: "దౌర్భాగ్యుడా! నలభయి ఏళ్లు దాటినట్లున్నాయి. ఇంకా రోమాన్సా?" అంది.

"నన్నర్థం చేసుకున్నావనుకున్నాను అనురాధా! రచయిత్రివై యుండి కూడా యింతటి ఛాందస భావాలున్నా యనుకోలేదు." అంటూ బయటకు వస్తున్నాడు. పాపం ఆ స్థితిలో అతనికి కనిపించటానికి జాలితో నాకు మనస్కరించలేదు. అందుకని తప్పుకు పోదామని గబగబ క్రిందకు దిగుతుండగా—యింతలోనే తలుపులు తీసుకుని బయటికి వచ్చాడు. "నమస్తే" అన్నాను విధిగా.

"నమస్తే" అంటు హడావుడిగా పోయి కారులో కూర్చున్నాడు.

"పాపం అనవసరంగా టాక్సీకి డబ్బు ఖర్చు పెట్టాడు అనుకుంటూ లోపలికి పోయాను.

అనూరాధ ఎదురుగా వచ్చి "ఎంత తప్పించుకుందామన్నా బలవంతంచేసి కారులో ఎక్కించుకు వచ్చాడు దుర్మార్గుడు...." అని యింకా చెప్పబోయి హఠాత్తుగా కన్నీళ్లు విడుస్తూ నేనింక రాయటం మానేస్తానండీ" అంది గాద్గదికంగా.

నే నామెను సమీపిస్తూ "అట్లయితే ఆంధ్రదేశం ఒక మహా రచయిత్రిని కోల్పోతుంది." అన్నాను దృఢ స్వరంతో.

అనూరాధ నమ్మలేనట్లుగా చూసింది.

ఆమె చేతిని నా చేతిలోకి తీసుకుని లాలనగా "నిజం, నీలాంటి రచయిత్రి భార్యగా లభించటం నా అదృష్టం" అన్నాను.

ఆమె ముఖంలో వేయికలువలు వికసించినవి. ఇన్నాళ్లు యీ విషయం చెప్పకుండా ఎందుకు దాచారు?" అంటూ నా హృదయంపై తల వాల్చింది. ★